# కొలిమికుంట - మల్లన్నపల్లి రోడ్డు నిర్మానానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 07( అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని కొలిమికుంట నుండి మల్లిఖార్జున స్వామి ఆలయం మీదుగా మల్లన్నపల్లె వరకు 3.35 కోట్ల రూపాయల నిధులతో నూతన బిటి రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. అనంతరం కొలిమికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడంతో పాటు మండలంలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి రెండిటిని సమన్వయం చేసుకుంటూ పాలన సాగిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో నిలబెడతామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొలిమికుంట గ్రామ సర్పంచ్ చొక్కుల తిరుపతి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పంజాల లక్ష్మణ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నెరువట్ల మల్లేశం, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, చొక్కుల కనకయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజానపురం చందు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,మున్సిపల్ పాలక వర్గం, సింగిల్ విండో పాలక వర్గం, మార్కెట్ కమిటీ పాలక వర్గం,గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపట్నం - వెదురుగట్ట బ్రిడ్జికి మహర్దశ

**•-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రూ.1కోటి 57 లక్షలు మంజూరు**



చొప్పదండి/కరీంనగర్, అక్టోబర్ 07( అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని భూపాలపట్నం నుండి వెదురుగట్ట వెళ్లే దారిలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన పాత బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ. 1కోటి 57 లక్షల నిధులను మంజూరు చేయించారు.ఈ సందర్భంగా చొప్పదండి మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మండల ప్రజల తరపున ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కొన్ని నెలలు గా ఈ బ్రిడ్జి కుంగిపోయి రైతులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ముఖ్యంగా వరి,పత్తి పంటలను మార్కెట్ కు తరలించే రైతులకు నరకయాతనగా మారిందని ఆయన తెలిపారు.రైతుల కష్టాన్ని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రైతుల క్షేమం కోరే నాయకుడు ఎమ్మెల్యే సత్యం అని నియోజకవర్గ ప్రజల కోసం రైతు ల అహర్నిశలు కష్టపడే మనస్తత్వం గల నాయకుడు మేడిపల్లి సత్యం ఆని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ కొనియాడారు. రైతు బిడ్డగా రైతుల కష్టనష్టాలను తెలిసిన వ్యక్తిగా ఎమ్మెల్యే చొప్పదండి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, వారి నాయకత్వంలో చొప్పదండి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

# సి.పి.ఎస్. ఉద్యోగుల డి.ఏ. ఏరియర్స్ మూడు వాయి దాలలోనే చెల్లించాలి:

**• టి.టి.యు. నాయకుల డిమాండ్.**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 7/అక్షరం న్యూస్: సిపిఎస్.ఉద్యోగుల డి ఎ ఏరియర్స్ ను మూడు వాయి దాలలోనే చెల్లించాలని టిటియు రాష్ట్ర అధ్యక్షుడు ము నగాల మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలం పల్లి ఆదర్శంరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కామా రెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మా ట్లాడుతూ ప్రభుత్వం పెండింగులో ఉన్న ఐదుడీఏలలో రెండు డీఏల ఉత్తర్వులు 128, 130 లనుబుధవారం వి డుదల చేసినట్లు తెలిపారు. మొదటి డి.ఏ.బకాయిలను సి .పి.ఎస్.ఉద్యోగులకు, పెన్షనర్లకు 33 వాయిదాల ద్వా రా 33 నెలల్లో చెల్లిస్తామని, రెండవ డి ఏ బకాయిలను 27 వాయిదాల ద్వారా 27 నెలల్లో చెల్లిస్తామని ఉత్తర్వు లు జారీ అయినట్లు తెలిపారు.గతంలో ఇచ్చిన డి.ఏ. బ కాయిలు ఉద్యోగుల ఖాతాలోకి జమ చేయడంలో ప్ర భుత్వం తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శించడంతో ఉద్యోగు లు నిరాశలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం విడుదల చేసిన డి.ఎ. లకు సంబంధించిన బకాయిలు 33నెలలు 27 నెలల్లో చెల్లిస్తామని తాత్సారం చేసే ఉత్తర్వులు ఇ వ్వడం సరైనది కాదని అన్నారు. ఈ విధానాలను టి.టి. యు. పక్షాన ఖండిస్తున్నట్లు తెలిపారు. వీటివల్ల సి.పి. ఎస్. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఆర్థిక నష్టం వాటిల్లుతు దని, ప్రభుత్వం ఉద్యోగుల పరిస్థితులపై సానుకూల దృ క్పథంతో ఆలోచించి మూడు వాయిదాలలో డి.ఏ. బకా యిలనుసి.పి.ఎస్, పెన్షనర్ల ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా నా యకులు మహమ్మద్ ముజుబుద్దీన్, కాంబ్లీ గోపాల్ తది తరులు పాల్గొన్నారు.

# పట్టణంలో రహదారుల ఆధునీకరణే లక్ష్యం

**•గత పాలకుల నిర్లక్ష్యంతోనే రాకపోకలకు కష్టాలు.**
**•పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి.**
**•నూతన కమ్యూనిటీ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలి.**
**•మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి.**
**•కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**



భద్రాద్రి కొత్తగూడెం /పాల్వంచ / అక్టోబర్ 7 / అక్షరం న్యూస్ –: ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పట్టణంలో రహదారుల ఆధునీకరణను వేగవంతంగా పూర్తి చేయడమే ప్రధాన ఎజెండాగా లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పాల్వంచ పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్ రోడ్లు పూర్తిగా ధ్వంసమై రాకపోకలు తీవ్ర ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో రూ 25లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గత పాలకులు ప్రజా అవసరాలను, మౌలిక సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా పాలన సాగించడం వల్లే ప్రధాన రహదారులు గుంతలమయమై ఇలాంటి దుస్థితి దాపురించిందని విమర్శించారు. నిత్యం రద్దీగా ఉండే అంబేద్కర్ సెంటర్ మార్గంలో ప్రజలు, వాహనదారులు పడుతున్న అవస్థలను గుర్తించి తక్షణమే రోడ్ల పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. చేపట్టిన రహదారి నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా పక్కాగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

అనంతరం నవభారత్ సీఎస్ఆర్ నిధులతో శేఖరం బంజరలో రూ 27లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం నూతనంగా అందుబాటులోకి వచ్చిన కమ్యూనిటీ హాల్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గ పరిధిలో నిరంతరం మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేషన్ కమిషనర్ కె సుజాత, నవభారత అధికారులు

శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, మూర్తి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు గుర్రం వెంకటేశ్వర్లు, గొర్లె అన్నపూర్ణ, బండి నరసింహ, కాల్వ భాస్కర్, గుణచరిత, బాలు నాయక్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, టీడీపీ నాయకులు కనగాల అనంతరములు, సీపీఐ నాయకులు నిమ్మల రాంబాబు, డి సుధాకర్, శనగారపు శ్రీనివాసరావు, గొర్లె నరేష్, నామ పండు, నూనావత్ దినేష్, వాడే లక్ష్మి, వజ్జ రాజేశ్వరి, యూసుఫ్, సత్యనారాయణ చారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో అర్హులందరికీ జీవో.76 పట్టాల పంపిణీ

**• ఆరు ప్రత్యేక బృందాలతో సర్వే ప్రారంభమైంది.**
**• అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పట్టాలు అందిస్తాం.**
**•కొత్తగూడెంలో రూ.1.99కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించాం.**
**•నగర ప్రజలకు సకల సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం.**
**• కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం/ అక్టోబర్ 7 / అక్షరం న్యూస్–: : పట్టణ పరిధిలో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న జీవో.76 పట్టాల మంజూరు ప్రక్రియ వేగంగా జరుగుతోందని, రెండు నెలల్లోనే అర్హులైన లబ్ధిదారులందరికీ పట్టాలు అందజేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం నగర పరిధిలోని 12, 14, 25, 49 డివిజన్లలో రూ.169 లక్షల వ్యంతో నిర్మించనున్న రోడ్లు, డ్రైన్లు, బతుకమ్మ ఘాట్ తదితర అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే 29వ డివిజన్లో రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. మూడో విడతలో భాగంగా జీవో.76 కింద పట్టణంలో 2,241 దరఖాస్తులు అందాయని, అందులో 1,420 దరఖాస్తుల విచారణ ఇప్పటికే పూర్తయిందని వెల్లడించారు. వీటిలో 150 పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. మిగిలిన 821 దరఖాస్తుల పరిశీలన కోసం ఆరుగురు తహసీల్దార్ల నేతృత్వంలో ఆరు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి సర్వే ప్రారంభించాయని చెప్పారు. రాబోయే రెండు నెలల వ్యవధిలోనే పూర్తి స్థాయి విచారణ ముగించి ప్రతి దరఖాస్తుదారుడికీ పట్టాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేదని, ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, డివిజన్ల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. శంకుస్థాపనలు పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, కార్పొరేటర్లు సుధాకర్ రాజు, బోయిన విజయ్ కుమార్, మంద నాగలక్ష్మి, వై శంకర్, స్థానిక నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గోపి కృష్ణ, గుత్తుల శ్రీనివాస్, యూసుఫ్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, భవాని ప్రసాద్, సాంబి రెడ్డి, వాడె రాములు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ చైర్మన్ ను కలిసిన అంబేద్కర్ సంఘం సభ్యులు

**-• అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి యథాస్థానంలో ప్రతిష్టించా లని వినతి.**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 7/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అంబేద్కర్ చౌక్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని సురక్షితంగా మునిసిపల్ కార్యాలయ ఆవర ణలో భద్రపరిచి, రోడ్డు విస్తరణ పనుల అనంతరం తిరిగి యదాస్థానంలో ప్రతిష్టించాలని అంబేద్కర్ సంఘం స భ్యులు కోరారు బుధవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీ కాంత్ నివాసంలో ఆయనకు కలిసి వినతి పత్రాన్ని అం దించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు వి స్తరణ పనుల అనంతరం యథాస్థానంలో విగ్రహాన్ని తిరి గి ప్రతిష్టించడం పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ గాదే తిరుపతి, ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు మ్యాతరి అమృతరావు, డివిజన్ అధ్యక్షుడు మర్లుసా యిబాబా,పట్టణ అధ్యక్షుడు ఎర్రోళ్ల ఎల్లుబాబు, ఎస్సీ,ఎ స్టీ ఉపాధ్యాయ సంఘం స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ మెగావత్ కనిరాం తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి అనుసరిస్తున్న తీరుపై ప్రజల్లో అసహనం

**•బీఆర్ఎస్ లో చేరిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 07: ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దానికి తోడు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనుసరిస్తున్న తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు తాటికొండ రాజయ్య ఆరోపించారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ ను బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన పలువురికి రాజయ్య బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీఎంపిపి వై.కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్, గూడ కిరణ్, తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల్లోని సమస్యలు నేరుగా పరిష్కారం

• జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



"పల్లె పల్లెకు పొన్నం అన్న" కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని సమస్యలు నేరుగా పరిష్కారం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.గతంలో మంత్రి గ్రామాల పర్యటనలో స్వీకరించిన వినతిపత్రాల ఆధారంగా ఏ మేరకు హామీలు నెరవేర్చామనే వివరాలతో గ్రామాల వారీగా ప్రగతి నివేదికను సిద్ధం చేసి ప్రజల ముందుకు తీసుకువస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా అధికారులు కూడా ప్రజలకు సేవ చేస్తున్నామనే సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గ్రామాల్లో ఆరోగ్యం, పారిశుధ్యం, విద్య, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం తదితర అంశాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్డీవో షర్మిల, సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ వైస్ చైర్మన్ బత్తుల వెంకటేష్, తహసీల్దార్, కనకయ్య ఎంపీడీవో రామ్మోహన్ చారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హృదయ -శ్వాసకోశ పునరుజ్జీవనంపై విద్యార్థులకు అవగాహన



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 7/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షే మ పాఠశాల/కళాశాలలో విద్యార్థులకు ఎంవర్సిటీ కాలే జ్ ఆఫ్ హెల్త్ సైన్సెస్, కూకట్‌పల్లి, హైదరాబాద్ వారి ఆ ధ్వర్యంలో సిపిఆర్ (హృదయ శ్వాసకోశ పునరుజ్జీవ నం) పై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ఎంవర్సిటీ నుండి వచ్చి మురళి మార్కెటింగ్ మేనేజర్, ప్రత్యూష అసిస్టెంట్ మేనేజర్, సుమాంజలి -- సీనియర్ ట్రైనర్, శంకర్ -- రీజినల్ మే నేజర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సుమాంజలి సీని యర్ ట్రైనర్, అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ ప్రాము ఖ్యతను విద్యార్థులకు వివరించారు.గుండె ఆగిపోయిన సందర్భంలో తక్షణమే స్పందించడం, అత్యవసర వైద్య సహాయం కోరడం, ఛాతీపై సరైన విధంగా ఒత్తిడి చేయ డం వంటి ప్రాథమిక సిపిఆర్ విధానాలను మానికిన్ ద్వారా ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులతో సిపి ఆ ర్ ప్రక్రియను అభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో పి. అరవింద్, ఎంపీసీ-XX విద్యార్థి సిపిఆర్ అభ్యాసంలో చురుకుగా పాల్గొని చురుకైన భాగస్వామిగా నిలిచాడు.అనంతరం విద్యార్థులకు హెల్త్ అలైడ్ సైన్సెస్, హాస్పిటా లిటీ, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులపై కెరీర్ గైడెన్స్ అం దించారు. ఆయా కోర్సుల్లో ఉన్న విద్య, ఉద్యోగ అవకా శాలు, భవిష్యత్ కెరీర్ మార్గాల గురించి ఎంవర్సిటీ బృం దం విద్యార్థులకు వివరించింది.ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు , ఎంవర్సిటీ బృందం, క ళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు కందగట్ల అంతర్జాతీయ 'టైల్లర్' అవార్డు


జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 07: విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు కందగట్ల గణేష్ ను అంతర్జాతీయ 'టైల్లర్' అవార్డు లభించింది. నైజీరియాకు చెందిన ఎ వాక్ త్రూ ఎడ్యుకేషన్ (ఏ.డబ్ల్యు, టీ.ఈ) సంస్థ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక టైలేజ్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్ -2026ను ఈ నెల 5న ప్రకటించారు. ఏ.డబ్ల్యు.టీ.ఈ తరపున వెల్ది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఆంగ్ల ఉ పాధ్యాయుడు కందగట్ల గణేష్ ను అవార్డును బుధవారం అందజేశారు. విద్యారంగంలో నాయకత్వం, నూతన ఆలోచనలు,అం కితభావం, విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషి, విద్యలో సానుకూల మార్పులకు చేస్తున్న సేవలను గుర్తిస్తూ కందగట్లగణేష్ ను ఏ.డబ్ల్యు.టీ.ఈ వ్యవస్థాపకురాలు, సీఈవో డాక్టర్ గ్లోరియా ఇఫెయిన్వా అయోగు అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కందగట్ల గణేష్ను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ చెరుకు శ్యామల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు జయశ్రీ, పార్వతి, మల్లం శ్రీధర్, ఆమనగంటి బాలరాజు, లలిత, సురేఖ,మాధురి, తమ్మ రవి, శశి కుమారి, సౌజన్య ప్రియ, శీను రుద్రమదేవి వినీల,సౌజన్య తదితరులు పాల్గొన్నారు



# ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లె పల్లెకు పొన్నం అన్న

### పల్లె పల్లెలో ప్రజా పాలన

చిగురుమామిడి /అక్టోబర్ 7, అక్షరం న్యూస్, చిగురుమామిడి మండలంలోని ముది మాణిక్యం, రామంచ, ముల్కనూర్, పీచుపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 'పల్లె పల్లెకు పొన్నం అన్న'--పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. గ్రామ ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా పాలనలో భాగంగా రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పెన్షన్లు, గృహజ్యోతి ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సబ్సిడీ, మహిళా సంఘాలకు సున్నా వడ్డీ, బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి రుణాలు అందుతున్నాయని మంత్రి తెలిపారు. రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, సన్న వడ్ల బోనస్, అర్హులకు కళ్యాణలక్ష్మి, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల ప్రయోజనాలు అందుతున్నాయన్నారు. పీచుపల్లిలో రూ.40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ.5 లక్షలతో పాఠశాల కిచెన్ షెడ్, రూ.10 లక్షలతో వీవో భవనం, పీచుపల్లి--వర్దపల్లి మధ్య సీడీ వర్క్సు రూ.80 లక్షలు కేటాయించామని తెలిపారు. సీతారాంపూర్‌లో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, రూ.5 లక్షలతో ఓపెన్ జిమ్, పాఠశాల మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు రూ.10 లక్షలతో వీవో భవనానికి శంకుస్థాపన చేసినట్లు మంత్రి వివరించారు. పీచుపల్లి గ్రామాన్ని సోలార్ విద్యుత్ వినియోగంలో ఆదర్శంగా నిలపాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతి ఇంటి వద్ద సోలార్ ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. రూ.2 లక్షల సోలార్ వ్యవస్థకు సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయం అందుబాటులో ఉందన్నారు. రైతులు



ఆయిల్‌పామ్ సాగు, పాడి పరిశ్రమ, పశుపోషణపై దృష్టి సారించి అదనపు ఆదాయం పొందాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ మొక్కలు, డ్రిప్ సదుపాయం కల్పిస్తోందన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత, ప్రతి పొలంలో పంటకుంట, ప్రతి గ్రామంలో ఊరుకుంట నిర్మించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలకు రుణ పరిమితిని పెంచి ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలు మెగా హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని, బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. 14 ఏళ్ల నిండిన బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు. అంగన్‌వాడీల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని చెప్పారు. చిగురుమామిడి మండల కేంద్రానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైందని, విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. పీచుపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, బస్సు సౌకర్యం, వ్యవసాయ రహదారులు తదితర సమస్యలను ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను అధికారులతో సమన్వయం చేసి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడం, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం, రైతులు--మహిళలు--యువతకు అండగా నిలవడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో షర్మిల, తహశీల్దార్ ఎంపిడివో రామ్మోహన్ చారి, సర్పంచ్ లు ఒంటెల కిషన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,గోగూరి లక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ వైస్ చైర్మన్ బత్తుల వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ ( ఎన్ హెచ్ ఎం ) కింద వివిధ కేటగిరీల పోస్టుల భర్తీకి దరఖాస్తులు

• జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

• డాక్టర్ బి. రామారావు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 7 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) కార్యాలయ పరిధిలోని జాతీయ ఆరోగ్య మిషన్ ( ఎన్ హెచ్ ఎం) విభాగంలో వివిధ కేటగిరీలలో ఖాళీగా ఉన్న 99 పోస్టులను కాంట్రాక్ట్ / అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నియామక ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఑ జిల్లా మేజిస్ట్రేట్ గారి అధ్యక్షతన ఏర్పడిన జిల్లా ఎంపిక కమిటీ ( డిఎస్ సీ) ద్వారా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుంది.ముఖ్యమైన సమాచారం ఑ మార్గదర్శకాలు: పోస్టుల సంఖ్య: 99 నియామక విధానం: కాంట్రాక్ట్ / అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన దరఖాస్తు స్వీకరణ తేదీలు:



08-10-2026 నుండి 13-10-2026 వరకు (కార్యాలయ పనివేళల్లో 5.00గ్రా.వీ.) దరఖాస్తు చేసుకునే విధానం: అర్హులైన అభ్యర్థులు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారమ్‌తో పాటు సంబంధిత విద్యార్హతలు, కుల, స్థానికత మరియు ఇతర ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను జతచేయాలి. దరఖాస్తు సమర్పించాల్సిన చిరునామా: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, రూమ్ నం. ఫీ-1, కలెక్టరేట్ కాంప్లెక్స్ (డిఓసి), వి. వెంకటాయపాలెం, ఖమ్మం.పోస్టుల వివరాలు, విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక నిబంధనలు తదితర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్ ల్లింకు://ఖమ్మం.ఎన్ఐసి.ఇన్/ ను సందర్శించాలనిదిగా కోరడమైనది. నిర్ణీత గడువు (13-10-2026, 5.00 గ్రా.వీ.) ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబోమని స్పష్టం చేశారు.

# వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.7.85 కోట్ల నిధుల.

• రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి భారీగా నిధులు..

• షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి 7.4 కోట్లు

మంజూరు:పరిఈ శ్రీమన్య

ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 7 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిందని మున్సిపల్ పిఈ శ్రీమాన్య తెలిపారు. రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ ఏర్పాటుకు రూ.7.85 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ఆయా పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభం కానుందని ఆమె వెల్లడించారు.

మున్సిపల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి మంజూరైన రూ.7.85 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను రెండు, మూడు రోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం పనులను దశలవారీగా ప్రారంభిస్తామని తెలిపారు.

**షాపింగ్ కాంప్లెక్స్‌కు రూ.7.04 కోట్లు..**



వైరా మున్సిపాలిటీ పరిధిలో రింగ్‌రోడ్డు వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కూడా రూ.7.04 కోట్ల నిధులు మంజూరయ్యాయని పిఈ శ్రీమాన్య తెలిపారు. త్వరలోనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు.

ఈ నిర్మాణం పూర్తయితే మున్సిపాలిటీకి ఆదాయ వనరులు పెరగడంతో పాటు వ్యాపారులకు కూడా సౌకర్యం కలగనుందని తెలిపారు.

**అమృత పథకంతో తాగునీటి సమస్యకు పరిష్కారం..**

అదేవిధంగా వైరా మున్సిపాలిటీలో అమృత పథకం కింద రూ.26.87 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు.

**ఈ నిధులతో తాగునీటి మౌలిక వసతుల**

అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం నీటి ట్యాంకుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనులు సుమారు 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ పిఈ శ్రీమాన్య వెల్లడించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609